ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
ఆదివారం 13 ఏప్రిల్ 2025 కరీంనగర్






# బీజేపీ గావ్‌చలో.. బస్తీ చలో

**ప్రజానావ, ఖైరతాబాద్:** బీజేపీ పిలుపు మేరకు గావ్ ఛలో – బస్తీఛలో కార్యక్రమాన్ని శనివారం జూబ్లీహిల్స్ డివిజన్ దిన్ దయల్ నగర్ బస్తీలో నిర్వహించారు. హనుమాన్ దేవాలయంలో నిర్వహించిన "స్వచ్ఛ భారత్"లో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే చింతల రాంచంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రధానమంత్రి 11 ఏళ్ల పాలనలో మౌలిక వసతుల కల్పనలో దేశంలో అద్భుతంగా పురోగమించిందని, రోడ్లు,రైల్వేలు,మెట్రో, విమానాశ్రయాలు గణనీయంగా అభివృద్ధి చెందాయన్నారు. ఉజ్వలా యోజన, స్వచ్ఛ భారత్, గరీబ్ కల్యాణ్ యోజన వంటి అనేక సంక్షేమ పథకాలు నిరుపేదల జీవితాల్లో గొప్ప పరివర్తన తీసుకొచ్చాయని చెప్పారు. కార్యక్రమంలో బీజేపీ ఖైరతాబాద్ అసెంబ్లీ కన్వీనర్ గడ్డం వెంకటస్వామి, జూబ్లీహిల్స్ డివిజన్ అధ్యక్షుడు ముద్దంగుల శ్రీనివాస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.




### చందుర్తి మండలం నర్సింగపూర్‌లో..

**ప్రజానావ, చందుర్తి :** మండలంలోని నర్సింగపూర్ గ్రామంలో బీజేపీ గావ్ ఛలో.. బస్తీ ఛలో అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎల్లల తిరుపతి రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పెరుక గంగరాజు, సీనియర్ నాయకులు చింతకుంట గంగాధర్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు చింతకుంట సాగర్, పెరుక రంజిత్, ముప్పిడి సత్తయ్య నిరటి చంద్రశేఖర్, సంపూనూరి దేవయ్య, చింతకుంట శ్రీనివాస్, మెరుపుల వెంకటేష్ జగిత్యాల రాజు, చింతపంటి శ్రీనివాస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



### కోనరావుపేట మండలంలో..

**ప్రజానవా, కోనరావుపేట:** కోనరావుపేట మండల కేంద్రంతో పాటు ధర్మారం, ఎగ్లాస్పూర్, కొండాపూర్, రామన్నపేట గ్రామాల్లో బీజేపీ మండల అధ్యక్షులు మిర్యాల్‌కార్ బాలాజీ ఆధ్వర్యంలో గావ్ చలో బస్తీ చలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చినటువంటి సంక్షేమ పథకాలను గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఆసరి దేవరాజు, ఇన్చార్జులు చింతల పరుశరాములు, బైరాగొని సురేష్ గౌడ్, అన్నవేని రాములు, బెంద్రం శ్రీనివాస్ రెడ్డి, ఇస్తరి ప్రవీణ్, చల్ల జితేందర్ రెడ్డి, తీగల జయశ్రీ,రవి, తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికుని కుటుంబాన్ని ఆదుకోవాలి



**ప్రజానావ, తాండూర్:** వేమనపల్లి మండలం దస్నాపూర్ గ్రామానికి చెందిన తాళ్లపల్లి రాకేష్ గౌడ్ 25 సంవత్సరాలు గీతావృత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కడానికి వెళ్లి చెట్టు పైనుండి కిందపడి చనిపోవడం బాధాకరమని, బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని మోకు దెబ్బ రాష్ట్ర అధికార ప్రతినిధి భూసారపు మొండి గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం తాండూర్ మండల కేంద్రంలోని ఐబీలో ఆయన మాట్లాడుతూ గీత కార్మికులకు రక్షణ కవచం కిట్లు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం అందించకపోవడం వల్లనే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఒకపక్క మేము గీత కార్మికులం ఆదుకుంటాము అని గొప్పలు చెప్పుకునే రాష్ట్ర ప్రభుత్వం ఈనాటి వరకు కూడా సక్రమంగా రక్షణ కవచం కిట్లు అందించకపోవడంతో పిట్టల రాలిపోతున్న గీత కార్మికులు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సక్రమంగా అమలు చేయాలని కోరుకుంటూ చనిపోయిన పేదగీతా కార్మికుడు అయినా తాళ్లపల్లి రాకేష్ గౌడ్ కుటుంబానికి 10 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు తాళ్లపల్లి శంకర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల భాస్కర్ గౌడ్, జిల్లా కార్యదర్శి గాజుల రమేష్ గౌడ్, యువజన నాయకులు తాళ్లపల్లి సాయి సృజన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతికి ఆహ్వానం



**ప్రజానావ, వాంకిడి :** మండల కేంద్రంలో ఈనెల 14న నిర్వహించే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు పలువురు జిల్లా ప్రముఖులను ఆహ్వానించి నట్లు మండల అంబేత్కర్ సంఘం నాయకులు తెలిపారు. శనివారం అదిలాబాద్ ఎమ్మెల్సీ దండ విట్టల్ , కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొక్కిరాల విశ్వ ప్రసాద్ రావు, జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, అదనపు ఎస్పి చిత్తా రంజన్ దాస్, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు లను ఆహ్వాన పత్రం అందించి కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా కోరినట్లు వారు తెలిపారు. ఉదయం 11 గంటలకు నిర్వహించే జెండా వందన కార్యక్రమం నుండి సామూహిక అన్నదాన కార్యక్రమం ఉ ంటుందన్నారు.

# అగ్రహారం అంజన్నను దర్శించుకున్న ప్రభుత్వ విప్ ఆది



**ప్రజానావ, వేములవాడ:** హనుమాన్ జయంతి సందర్భంగా వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం శ్రీ ఆంజనేయ స్వామిని ప్రభుత్వ విప్‌విప్ ఆది శ్రీనివాస్‌దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేశారు. ఆయనకు ఆలయ ఈఓ నాగరపు శ్రీనివాస్ ఘనస్వాగతం పలికారు. అర్చకులు ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ ప్రజలందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ నెల 4 నుంచి ఆలయంలో ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయని చెప్పారు. మన రాష్ట్రంలో హనుమాన్ ఆలయం లేని గ్రామాల్లేవన్నారు. రథోత్సవంలో భక్తులకు ఇబ్బందులూ లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో ఎమ్మెల్యేగా లేకున్నా ఏటా స్వామి వారిని దర్శించుకునేవాడిని, అంజన్న ఆలయ అభివృద్ధి కి కృషి చేస్తానని చెప్పారు. ఆలయ అధికారులు,అంజన్న భక్తుల సూచనల మేరకు సమగ్ర కార్యాచరణ రూపొందిస్తామన్నారు.

## కల్యాణ మహోత్సవంలో ఏనుగు మనోహర్ రెడ్డి

**ప్రజానావ, వేములవాడ:** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం ఎదురుగట్ల గ్రామంలో జరుగుతున్న వేంకటేశ్వర స్వామి వారి కల్యాణ మహోత్సవంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేంకటేశ్వర స్వామి వార్లను దర్శించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు వారిని శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గంగరాజు, మండల అధ్యక్షుడు గోస్కుల రవి, మాజీ ఎంపిటీసీ వెల్మ నర్సవ్వ– బాల్ రెడ్డి, ఆలయ కమిటీ వైస్ చైర్మన్ రాఘవ రెడ్డి, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ కడారి తిరుపతి, మాజీ ఉప సర్పంచ్ షేక్ అహ్మద్, మాజీ వార్డు సభ్యులు పొత్తూరి శ్రీనివాస్, సోయినేని రాజు, నర్సయ్య, అనిల్ రెడ్డి, ప్రభాకర్, రాజేంద్ర ప్రసాద్, మహేష్, గోస్కుల వేణు, గంగాధర్, రవి, బాలాజీ, హరీష్, భగవాన్, ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు తదితరులు, ఉన్నారు.





## హనుమాన్ భక్తులకు మజ్జిగ, పండ్లు పంపిణీ

ప్రజానావ, వేములవాడ: మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో శనివారం సంకట వీర విమోచన భక్త వీరాంజనేయ స్వామి జాతర సందర్భంగా అగ్రహారంలో భక్తులకు బట్టర్ మిల్క్, అరటి పండ్లు, మినరల్ వాటర్ పంపిణీ చేసినట్టు ట్రస్టు నిర్వాహకులు ట్రస్టు మధు మహేష్ తెలిపారు. దీనికి ముఖ్య అతిథిగా వేములవాడ టౌన్ ఇన్‌స్పెక్టర్‌వీరప్రసాద్ హాజరై, భక్తులు ప్రసాదం అందజేశారన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు డాక్టర్ బెజ్జంకి రవీందర్, వొడ్యాల వేణు, పాత సంతోష్, పసుల శ్రీనివాస్, గొండ ప్రసాద్ చిన్నారులు పాత సహస్ర, ఋషికేశ్ తదితరులు పాల్గొన్నారు.





## విద్యానగర్ డెవలప్‌మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్‌ఏకగ్రీవం

**ప్రజానావ, సిరిసిల్ల:** విద్యానగర్ డెవలప్‌మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ లో శనివారం జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా శ్రీ గుడ్ల కిషన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా శ్రీ రెడ్డిమల్ల కొండయ్య, ఉపాధ్యక్షులు కే జితేందర్, కోశాధికారిగా వేముల హరికృష్ణ, ఉపకోశాధికారిగా గుర్రం మహేందర్ గారాలు ఎన్నికయ్యారని ఎలెక్షన్ ఆఫీసర్లు టీ శ్రీధర్, పీ సుభాష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్తీక్, తిరుపతి రెడ్డి, మాజీ ప్రధాన కార్యదర్శి గుర్రం ఆజనేయులు, సభ్యులు అభిలాష్, స్వామి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..



# తాండూర్‌లో కాంగ్రెస్ పాదయాత్ర







**ప్రజానావ, తాండూర్:** బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు శనివారం తాండూర్ మండలంలోని ఐబీ చౌరస్తాలో జై బాపు.. జై భీమ్.. జై సంవిధానం.. సన్నాహక పాదయాత్ర మండలాధ్యక్షుడు ఎండీ ఈసా, మాజీ ఎంపీపీ సిరంగి శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వారు మాట్లాడుతూ బాపు ఆశయాలు, అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని అన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో విజయాన్ని సాధించేందుకు రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా జరుపుకోవాలని, భారత రాజ్యాంగం ప్రపంచంలోనే ఆదర్శంగా నిలిచిన గొప్ప రాజ్యాంగం అని దాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడుపై ఉందని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, సేవాదళ్‌సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కౌటాల మండలంలో..

**ప్రజానావ, కౌటాల:** మండలంలోని గుడ్లబోరి, గుండాయిపేట్, తుమ్మిడిహేటి గ్రామాల్లో శనివారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ దండేవిట్టల్ నాయకత్వంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇరిగిరాళ్ల భాస్కర్, బోర్ కొటే విట్టల్ ,గట్టయ్య, రాజయ్య, కలిమ్ పాషా, రుషి, శ్రీమాన్, జాడే గోవిందు, రవి, నరాల పోచం, పారుపల్లి పోచం, రాయసిడం భీమ్రావు, బాలశౌరి తదితరులు పాల్గొన్నారు.

## ఒలింపియాడ్ విజేతకు ల్యాప్‌టాప్



**ప్రజానావ, కాగజ్ నగర్:**పట్టణం సర్సిల్క్ లోని ఎమ్మెల్యే నివాసంలో ఫిబ్రవరి 2న నిర్వహించిన ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్ పరీక్షలో కాగజ్ నగర్ పట్టణం శ్రీ చైతన్య పాఠశాల బ్రాంచ్ విద్యార్థి రామడుగుల ఆర్య ప్రతిభ కనబర్చగా, శనివారం ఎమ్మెల్యే విద్యార్థిని అభినందించి ల్యాప్‌టాప్‌ను అందజేశారు. తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని విద్యార్థికి సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య స్కూల్స్ చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీ విద్య, రాష్ట్ర సమన్వయకర్త శ్రీ జయరాజ్, మంచిర్యాల ఏజీఎం శ్రీ అరవింద్ రెడ్డి, కోఆర్డినేటర్లు నాగరాజు, జయశ్రీ, ప్రిన్సిపాల్ స్రవంతి, ప్రాథమిక ఇన్‌ఛార్జ్ దీప్తి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆరుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్

**ప్రజానావ, బెల్లంపల్లి:** రాంనగర్, బెల్లంపల్లి లో ఇరవేణి ప్రసన్న ఇంట్లో శనివారం సాయంత్రం ఆరుగురు పేకాటరాయుళ్లను పోలీసులు అరెస్ట్‌చేశారు. పక్కా సమాచారం మేరకు బెల్లంపల్లి ఒకటవ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌ఎన్.దేవయ్య, ఎస్సై జీ రాకేష్ సిబ్బందితో వెళ్లి, ప్రసన్న ఇంటిపై దాడి చేశారు. అక్కడ పేక ఆడుతున్న బెల్లంపల్లికి చెందిన బోట్లకుంట ఆర్జయ్య, బెల్లంపల్లి మహేష్, రాళ్లబండి శ్రీకాంత్, పూసల శ్రీకాంత్, తోట శంకర్, ఫయాజ్ మహమ్మద్ అదుపులోకి తీసుకోగా, భూక్యా సాయి పారిపోయాడు. పట్టుబడ్డవారి నుంచి రూ.1,11,140, 5 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

## లారీ, ఆర్టీసీ బస్సు ఢీ

### లారీ డ్రైవర్‌మృతి.. ప్రయాణికులకు గాయాలు



**ప్రజానావ, నర్సాపూర్(జీ):** నిర్మల్ భైంసా జాతీయ రహదారిపై రాజురా నుండి నిర్మల్ వెళ్తున్న ఆర్టీసీ బస్సు, నిర్మల్ నుండి భైంసా వైపు వెళ్తున్న లారీ ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో బస్సు, లారీ ముందు భాగాలు నుజ్జునుజ్జు అయ్యాయి. స్థానికులు డ్రైవర్‌ను రక్షించేందుకు ప్రయత్నాలు చేశారు. 108 అంబులెన్స్ లో నిర్మల్ ఏరియా ఆసుపత్రికి తరలించగా లారీ డ్రైవర్ మృతి చెందారు. ఈ ప్రమాదం వల్ల ఇరువైపులా ట్రాఫిక్ జామ్ అయింది సమాచారం అందుకున్న నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీనా, గ్రామీణ సీఐ కృష్ణ, ఎస్సై సాయి కిరణ్ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రయాణకులకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ క్లియర్ చేయడంతోపాటు క్షతగాత్రులను దగ్గరుండి ఆసుపత్రికి తరలించారు.

## సైనిక్ స్కూల్‌కు ఎంపికైన విద్యార్థులకు సత్కారం



**ప్రజానావ, మంచిర్యాల:** మంచిర్యాల జిల్లాలోని మందమర్రి పట్టణంలో గల లత ఇనిస్టిట్యూట్‌ఆఫ్ నవోదయ సైనిక్ పాఠశాలలో శిక్షణ తీసుకొని గుర్రం ఆకాశ పటేల్, బానోతు రితిక రాజ్ సైనిక్ స్కూల్ పరీక్షల్లో ఉత్తీర్ణులై అర్హత సాధించినందున జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ జిల్లాలోని నస్పూర్ లోగల కలెక్టర్ కార్యాలయంలో ఇరువురు విద్యార్థులకు జ్ఞాపకలిచ్చి, సత్కరించి అభినందించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ చిన్న వయసు నుండే విద్యార్థులకు కష్టపడి లక్ష్యాన్ని సాధించాలనే సంకల్పం ఉండాలని జీవితంలో ఉన్నత స్థానాలను సాధించాలని కోరారు.

## ప్రమాదవశాత్తూ కారు దగ్ధం



**ప్రజానావ, మంచిర్యాల:** జైపూర్ మండం రసూల్‌పల్లి సమీపంలోని జాతీయ రహదారి వద్ద ప్రమాదవశాత్తు కారులో మంటలు చెలరేగి కారు దగ్ధమైన ఘటన శనివారం సాయత్రం జరిగింది. టూటౌన్‌ఎస్సై నాగరాజు వివరాల ప్రకారం.. వేమనపల్లి మండల ముల్కలపేటకు చెందిన కవిరాజ్ తన కుటుంబ సభ్యులతో కలిసి కారులో కొండగట్టుకు వెళ్లి, తిరిగి ఇంటికి వస్తుండగా, ఇందారం ఎక్స్‌రోడ్డు వద్ద మంటలు రావడం గమనించి ఆర్పారు. అనంతరం మళ్లీ వెళ్తుండగా రసూల్‌పల్లి సమీపంలో తిరిగి మంటలు వ్యాప్తి చెందడంతో పక్కకు ఆపగా, అప్పటికే పూర్తిగా మంటలు అంటుకొని వాహనం కాలిపోతుంది. అగ్నిమాపక సిబ్బంది మంటలు ఆర్పివేయగా కారు పూర్తిగా దగ్ధమైంది. ఎలాంటి ప్రాణనష్టం లేకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు.

## టోంకినిలో హనుమాన్ జయంతి



**ప్రజానావ, సిర్పూర్(టీ):** సిర్పూర్ మండలంలోని టోంకిని హనుమాన్ ఆలయంలో శనివారం హనుమాన్‌జయంతి నిర్వహించారు. దీక్షాపరులు హనుమాన్ మాల విరమణ చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. టోకెన్ గ్రామంలో హనుమాన్ శోభయాత్ర ఘనంగా నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా సిర్పూర్ ఎస్సై కమలాకర్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు.





## ఆలయాల అభివృద్ధికి కృషి

### ఆలయ ప్రహరీ పనులకు ఎమ్మెల్యే భూమిపూజ

**ప్రజానావ, కడెం :** రాష్ట్రంలోని ఆలయాలను సుందరంగా తీర్చిదిద్దడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శనివారం కడెం మండలంలోని మాసాయిపెట్ గ్రామంలో హనుమాన్ ఆలయం చుట్టూ 6లక్షల పైచిలుకు నిధులతో నిర్మించనున్న ప్రహరీ నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఖానాపూర్ ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సబ్బండ వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తోందని పేర్కొన్నారు.రాష్ట్రంలోని అన్ని ఆలయాలను అభివృద్ధి పరిచేందుకు ప్రభుత్వం పాటు పడుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎమ్సి చైర్మన్ పడిగెల భూషణ్ ఆలయ కమిటీ చైర్మన్ దినకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు పొద్దుటూరి సతీష్ రెడ్డి మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లేష్ యాదవ్ నాయకులు తక్కళ్ళ సత్తన్న రెంకల శ్రీనివాస్ యాదవ్ ఆకుల లచ్చన్న కోల శ్రీనివాస్ దుర్గం రాజేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల జయంతి వేడుకలు



**ప్రజానావ, గంభీరావు పేట:** గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహనీయుల జయంతిని పురస్కరించుకొని కళాశాల ప్రిన్సిపల్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తెలుగు విభాగం అధ్యాపకురాలు దీపిక భార్గవి , కళాశాల హిస్టరీ ఆధ్యాపకులు డాక్టర్ ఎం ప్రభాకర్ జ్యోతిరావు పూలే జీవిత చరిత్ర గురించి వివరించారు. కళాశాలకు చెందిన జాతీయ సేవా పథకం ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పాక ధర్మపురి మహనీయుల జయంతిని పురస్కరించుకొని క్విజ్ కాంపిటీషన్ నిర్వహించారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ ద్వితీయ బహుమతులు అందించారు. అనంతరం మహాత్మ జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం ప్రభాకర్,ఐ క్యూ ఏ సీ కోఆర్డినేటర్ డాక్టర్.వై ఆంజనేయులు,టాస్క్ కోఆర్డినేటర్ డాక్టర్. శ్రావణ్ కుమార్, వెక్ కోఆర్డినేటర్ వి వాణి, డాక్టర్. ఆది విష్ణు, డాక్టర్ కె వి బిక్షమయ్య, శ్రీనివాస్ మనోహర్, సుచరణ్, కృష్ణ ప్రసాద్, మహేష్,సీ హెచ్ మహేష్, జగన్నాథం, శ్రీనివాస్ దీపిక భార్గవి శైలజ తదితర అధ్యాపకులు , అధ్యాపకేతర బృందం తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ శోభాయాత్ర

**ప్రజానావ, ఆసిఫాబాద్ రూరల్:** మండలంలోని మోతుగూడ గ్రామంలో హనుమాన్ జయంతిని పురస్కరించుకొని శనివారం శ్రీ ప్రసన్న భక్త ఆంజనేయం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం గ్రామంలో భాజా భజంత్రీల మధ్య భక్తిశ్రద్ధలతో స్వాములు హనుమాన్ శోభాయాత్రను నిర్వహించారు.



## బెజ్జూర్ లో ఘనంగా హనుమాన్ జయంతి

**ప్రజానావ, బెజ్జూర్ :** మండల కేంద్రంలో హనుమాన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వాసులు బెజ్జూర్ రంగనాయక ఆలయ సముదాయం నుండి ద్విచక్ర వాహన ర్యాలీగా మండలంలోని బెజ్జూర్ ఎలకపల్లి సిద్దాపూర్ తదితర గ్రామాల్లో పర్యటిస్తూ హనుమాన్ ఆలయాలను సందర్శిస్తూ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బైక్ ర్యాలీని ఎస్సై కొట్టే ప్రవీణ్ ప్రారంభించారు. కార్యక్రమంలో రంగనాయక స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు తంగడపల్లి మహేష్, దుకాణ సముదాయాల సంఘం అధ్యక్షులు రాచకొండ స్వప్నిల్, ఆర్యవైశ్య సంఘం జిల్లా యువజన విభాగం అధ్యక్షులు పుల్లూరి సతీష్ కుమార్, మాది సంఘం అధ్యక్షులు ఆదా అశోక్, మత్స్యకారుల సంఘం నాయకులు సూర్ల ఇస్తారి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాచకొండ శ్రీ వర్ధన్, బిజెపి మండల మాజీ అధ్యక్షులు జాడి డిగంబర్, వివిధ పార్టీల నాయకులు, కుల సంఘాల పెద్దలు, గ్రామస్తులు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



